# దేవుని రాజ్యవిత్తనము మరియు మానవ హృదయములపై దానియొక్క ప్రభావము

## ఉపోద్ఘాతము

*పరలోకమందున్న మాతండ్రీ నీ నామము పరిశుద్ధ పరచబడునుగాక నీ రాజ్యము వచ్చుగాక నీచిత్తము పరలోకమందు నెరవేరునట్లు భూమియందును నెరవేరును గాక. మత్తయి 6:9,10*

దేవుని రాజ్యము వచ్చునుగాక అని మనము ప్రార్థించవలసిన అవసరతలేదని చెప్పబడెను, ఎందుచేతననగా అది ఇంతకు ముందే క్రైస్తవుల కొరకై వచ్చియున్నది. చారిత్రక దృష్టి కోణంలో నుండి చూచిన ఇది వాస్తవమై యున్నది, కాని మన వ్యక్తి గతమైన ఆత్మీయ స్థాయి నుండి కొన్ని ప్రార్థనలు ఇప్పటికీ అవసరమైయున్నవి. దేవుని చిత్తము ఎక్కడ అమలులో వుండునో అక్కడ దేవుని రాజ్యము వున్నది. బహుశా దేవుని చిత్తము మన జీవితములలో పూర్తిగా నెరవేర్చబడక పోయినట్లయితే, మనము ఆయన రాజ్యము వచ్చుట కొరకు ప్రార్థించవలెను (లూకా 17:20,21).

రెండవ భాగమునందు, దేవుని వాక్యమైయున్న రాజ్యము యొక్క బీజమును గూర్చి మనము పరిశోధించుదము. క్రైస్తవులు విత్తనములు నాటబడు నేలయై యున్నారు. ఉన్నతమైన జీవితమును వెదకు వారికి పరలోక సంబంధమైన శక్తులు అందుబాటులో వున్నవి. దేవుని చిత్తము మరియు దేవుని రాజ్యము, జీవ నియమములను అన్వయించు కోణంలో నుండి చూచిన ఒక విధముగా పర్యాయ పదములైయున్నవని మనము అర్థము చేసుకొందము. అయితే, అది "క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యము" అను పరిధియైయున్న "క్రీస్తునందు"వున్న మనకు మాత్రమే పనిచేయును (ఎఫెసీ. 5:5). "క్రీస్తునందు" జీవించుచున్న జీవితము మనకు ఆధారమైన బలమైన పునాదిని అందించును. ఎందుచేతననగా ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదములు అందు బాటులో వున్నవి (ఎఫెసీ. 1:3-14).

మన లక్ష్యము మిగిలిన వాటినన్నిటిని విడచిపెట్టి, ఒక జీవిత విధానముగా దేవుని యొక్క రాజ్యమును వెదకుటకు మరియు మనస్సును నింపు కొనుటకు మనలోవున్న ప్రతివారు సిద్ధముగా నుండవలెను. ఆనందము మరియు ఫలవంతమైన జీవితమును కలిగి యుండుటకు యేకైక మార్గముగా యేసు బోధల యందు విశ్వాసమును కట్టుకొనుటకు మనము ఆశించుచున్నాము. ఈ జీవితము యొక్క ఫలము, ఆయన బిడ్డలుగా దేవునితో నిత్యజీవము నిచ్చుననునది మనకిచ్చు వాగ్దానమై యున్నదని మనము విశ్వసింపవలెను.

ఈక్రింద పేర్కొన్న దేవుని గూర్చిన మరియు క్రైస్తవులనుగూర్చిన కొన్నిదృక్పథములు మనము రెండవ భాగమునందు పఠించు ఉపమాన ములను అర్థము చేసుకొనుటకు మనకు సహాయము చేయును.

1. దేవుడు మానవాళిని సృజించుటకు గల కారణము ఆయన నిత్య రాజ్యమునందు కుమారులుగా విశ్వాసులైన ప్రజలను పొందుటకొరకైయున్నది. రోమా 8:28-30; ఎఫెసీ. 1:3-6; 2 కొరింథీ. 6:17,18; హెబ్రీ. 2:10 దయచేసి చదువుము.
2. యేసుక్రీస్తునందున్న విశ్వాసమును బట్టి దేవుడు మానవాళికి కృపలను అను గ్రహించుటకు గల కారణము యేమైయున్నదనగా పరిపక్వత చెందిన సమస్త ప్రజలు మంచి, చెడుల జ్ఞానమును కలిగివుండుట కొరకైయున్నది. ఇట్లు మనకు ఎందుకు జరిగినదనిన ఆదాము, హవ్వలు దేవుడు వారితో చేసుకొనిన నిబంధనను మీరిరి గనుకనే వారు పాపము చేసిరి. ఆది. 3:22; 1 కొరింథీ. 15:45-49; రోమా 5:12 దయచేసి చదువుము.
3. దేవుని రాజ్యమునందు బిడ్డలకొరకై దేవుడు యేర్పాటు చేసిన కార్యక్రమము మొదటి అంశమై వున్నదని దయచేసి గమనింపుము. ఆదాము, హవ్వలు మంచిచెడ్డలనిచ్చు వృక్ష ఫలమును తినుటచే పాపులయిన తరువాత రెండవ అంశము అవసరమై యుండెను. అప్పటి నుండి ఈ ఇద్దరి నుండి సమస్త మానవాళి వచ్చెను గనుక మనము కూడా మంచి చెడ్డల జ్ఞానమును కలిగి యున్నాము. మనము ప్రతిసారి మంచిని ఎంపిక చేసుకొనలేము, గనుక మనము పాపము చేతుము. యవ్వన బిడ్డలు పరిపక్వత చెందుచుండగా వారి యొక్క మనస్సాక్షి ఈ జ్ఞానముతో పని చేయును మరియు స్వకీయ దోషారోపణను యేర్పరచును. దేవుడు ఒక పాపితో సహవాసము చెయ్యడు. అందును బట్టి, ఆయన మన కొరకై "విశ్వాస మూలముగా నీతిమంతులుగా తీర్చబడుట"ను యేర్పరచెను. ఇది మన జీవితములలో దేవుని కుమారత్వ కార్యక్రమము కొరకైన దానిననుసరించి క్రైస్తవులకు దేవునితో సమా ధానమును అనుగ్రహించును. రోమా 4:25-5:5 చదువుము.
4. యేసుక్రీస్తు ద్వారా అనుగ్రహించబడిన దేవుని క్రొత్త నిబంధన యొక్క అన్ని అంశములను మనము స్పష్టముగా అర్థము చేసుకొనవలసిన అవసరతయున్నది. హెబ్రీ 8:10-12 వచనములయందు మూడు సంగతులు స్పష్టముగా పేర్కొనబడెను: దేవుడు మన హృదయము మరియు మనస్సుల మీద తన ఆజ్ఞలను వ్రాయును (ముద్రించును). ఆయన మనకు దేవుడై యుండును, మనము ఆయన ప్రజలమై (కుటుంబమై) యుందుము. దేవుడు మన పాపములను ఇకయెన్నడు జ్ఞాపకము చేసుకొనడు (మనస్సాక్షిని శుద్ధిచేయును). మనము ఆయన నిబంధనను అంగీకరించి మరియు పాటించినట్లయితే దేవుడు మన హృదయములపై, మనస్సులపై వ్రాయు జీవ నియమములను మనము అర్థము చేసుకొందుమని మనము నిశ్చయము చేసుకొనవలెను. యోహాను 1:1-4 మరియు రోమా 8:1-8 చూడుము.

5. దేవుడు ప్రతి మానవునియందు తనలో మూడు అభ్యసన (నేర్చుకొను) స్థాయిలను సృజించెనని మనస్సులో నుంచుకొనుట మనకు సహాయము చేయును. మనము “స్వీకరింతుము” మరియు మన మనస్సులలో వున్న సమాచారమును గ్రహింతుము (అర్థము చేసుకొందుము). మన మనస్సులలో వున్న ఈ సమాచారమును బట్టి కొన్ని ఆలోచనలను వృద్ధి పరచుకొందుము. మన అనుభూతులు నిరీక్షణను కలిగియుండిన మనము విశ్వాసము కలిగియుందుము. మనము విశ్వసించి నట్లయిన మన సహజకోరికలకు ప్రయోజనకారిగా వుండును. మూడవ స్థాయి యేదనిన, మనము మొదటి స్థాయిని మరియు రెండవ స్థాయిని మన వ్యక్తిగతముగా చేసుకొనుటలో ఒకదానితో మరొకటి మనలో మనకు జరుగు చర్య మరియు తరువాత మన విశ్వాసము మన ప్రవర్తనయందు వెల్లడి చేయబడును.